తానూర్ : బీఆర్ఎస్‌లో చేరిన వారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా : ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాసర : ప్రచారం చేస్తున్న నాయకులు

బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

భైంసాటౌన్ : చింతల్‌బోరిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- ముథోల్‌లో భారీ చేరికలు
- మండల మాజీ ఉపాధ్యక్షుడు ఎజాజ్‌తో పాటు 300ల మందికి పైగా చేరిక

ముథోల్ : ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొన్న మైనార్టీలు, నాయకులు

తానూర్, నవంబర్ 5 : ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలంతా అండగా ఉండాలని ముథోల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బెల్‌తరోడ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ముథోల్ నియోజకవర్గ రూపురేఖలు మారి పోయాయని పేర్కొన్నారు. బెల్‌తరోడ గ్రామాన్ని కొత్త మండలంగా ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని సన్మానించారు. బెల్‌తరోడ గ్రామస్తులు విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

మండలంలోని మొగిలి, వడ్‌గావ్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు 60 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ గోప సాయినాథ్, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావు పటేల్, భైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జేకే పటేల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విలాస్‌గాదేవార్, భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిప్పెర కృష్ణ, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జెల్లావార్ చంద్రకాంత్, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతారెడ్డి, చంద్రకాంత్‌యాదవ్, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌పటేల్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు తాడేవార్ విఠల్, గ్రామ వీడీసీ అధ్యక్షుడు మేకల గంగాధర్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, నవంబర్ 5 : ముథోల్‌లో పలువురి చేరికలతో బీఆర్ఎస్‌లో జోష్ మరింత పెరిగింది. మాజీ ఉపాధ్యక్షుడు ఎజాజ్‌తో పాటు తరోడా మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్‌తో పాటు ముథోల్‌లోని దాదాపు 300లకుగా పైగా మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ నుంచి డీలక్స్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. అంతకుముందు ముథోల్‌లోని నయాబాది చౌరస్తాలో మండలవాసులు ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మగ్దుమ్, మాజీ సర్పంచ్ అనిల్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అలాగే పిప్రి, ముద్గల్ గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, పోతన్న యాదవ్, ఎంపీటీసీ ఆత్మస్వరూప్, జైబీం, రాంచందర్, నరేశ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నేతల ప్రచారం

భైంసా, నవంబర్ 5 : భైంసాలోని 24వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలన్నారు. నాయకులు అహద్, వాసే, జావిద్, షాబీర్, సాయినాథ్, రహమాన్, మునీర్, బారీ, రహీం, అతిఖ్ తదితరులు పాల్గొన్నారు.

చింతల్‌బోరిలో..

భైంసాటౌన్, నవంబర్ 5 : మండలంలోని చింతల్‌బోరి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ జడ్పీటీసీ సూర్యకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ సాహెబ్ రావు, హంపోలి సర్పంచ్ ప్రసాద్ పటేల్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, భూమేశ్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

బాసరలో..

బాసర, నవంబర్ 5 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మరోసారి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా విఠల్‌రెడ్డి ముథోల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మరోసారి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

లోకేశ్వరం, నవంబరు 5 : లోకేశ్వరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి గడ్డిగారి విఠల్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాసుందర్, ఎంపీపీ లలితా భోజన్న, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్ రావు పటేల్, స్థానిక సర్పంచ్ సౌజన్య కపిల్, సర్పంచ్‌లు వెంకట్‌రావు, సాయన్న, భీంరావు, ఎల్లన్న, దిగంబర్, రమణా రెడ్డి, ముత్తాగౌడ్, శేఖర్ రెడ్డి, ముత్తన్న, ఎంపీటీసీలు సాయారెడ్డి, గంగాధర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దడిగే రవి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ గంగారావు, విజయ్ రావు, నాగరావు, సాయారెడ్డి, రాజు, సవీన్, పనిల్ రావు, రసూల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకుడికి సన్మానం

సంజీవ్‌ను సన్మానిస్తున్న వాలా సభ్యులు

కుంటాల, నవంబర్ 5 : మండల కేంద్రానికి చెందిన చిప్ప సంజీవ్ కుమార్ నిర్మల్‌లోని గురుకుల డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గానూ బహుజన సాహిత్య అకాడమీ ఇటీవల హైదరాబాద్‌లో సంజీవ్‌కు జాతీయ అవార్డును ప్రదానం చేసింది. ఇటీవల జార్ఖండ్‌కు చెందిన రాధా గోవింద్ యూని వర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన సందర్భంగా వాకింగ్ అండ్ లాఫింగ్ అసోసియేషన్ (వాలా) కుంటాల శాఖ ఆధ్వర్యంలో సంజీవ్‌ను ఘనంగా సన్మానించారు. సభ్యులు తిరుపతి గౌడ్, రమేశ్, నారాయణ, సంతోష్, కృష్ణారావు, గజ్జారాం, తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్‌లో అన్నదానం

భైంసా, నవంబర్ 5 : భైంసా పట్టణంలోని నేతాజీ నగర్‌లో ఆదివారం పాండ్రిమైసమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో నేతాజీ నగర్ వాసులు భూమయ్య, సాయినాథ్, సందేశ్, తదితరులు ఉన్నారు.

పూజలు చేస్తున్న నేతాజీ నగర్ వాసులు

సందడిగా మారిన బుక్‌స్టాల్

దుకాణాల యజమానులు ఖాతా పుస్తకాల కొనుగోలు

భైంసా, నవంబర్ 5 : భైంసా పట్టణంలో ఆదివారం మంచి రోజు కావడంతో పలువురు దుకాణదారులు, వ్యాపారులు ఖాతా పుస్తకాలను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో సందడి నెలకొంది.